## కూనిరాగాలు

లోకబంధు

(5 వ పేజీ తరువాయి)

నక్కరేదు. అనతికాలంలోనే ఇట్లాంటి స్థితికి దిగజారిపోయివున్న యీ విద్యావిలను నిమ్మకు నీరెత్తినట్లు పెరటం చేసి ఆదిలోనే వెళ్ళి మామూలుగా వుంచితేనే కొంత నయమేమో అనిపిస్తుంది. చేసినతప్పులు దిద్దుకోవడంలోనే మన వ్యక్తిత్వం వ్యర్థం అయిపోతున్నది. అంతకంటే ఏంచేస్తాం?

* * *

దొడ్ల కౌసల్యమ్మ స్త్రీల కళాశాలకు అందమైన రెండంతస్తుల అద్భుతమైన హాస్టల్ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ యిచ్చింది. టెండర్లకు పిలుపువచ్చిందిగానీ ఆ 'తతంగం' అయ్యి, బిల్డింగు పూర్తయ్యేసరికి యింకో సంవత్సరమైనా పట్టవచ్చు.

ఈలోగా లేడీస్ కాలేజి నూతన బిల్డింగుకు వెనకాతలవున్న పాత రెక్టర్ బంగళాని మరమ్మత్తుచేసి నూరుమంది విద్యార్థినులకు తాత్కాలిక హాస్టలుగా కేవలం ఆగష్టునెలమంతైనా ప్రారంభం మవుతుందంటున్నారు. వంటపాత్రలూ గిన్నెలూ, యితర సరంజామాలూ అంతా కూడా ఎప్పుడో హాస్టల్ సిద్ధమైనట్లున్నది. 'వరుసగా' రావడమే తరువాయి. లేడీస్ హాస్టల్ నిర్వహణ అంటే గురుతరమైన బరువు బాధ్యతలే విషయం ప్రత్యేకించి చెప్పనక్కరేదు.

గూడూరు ప్రభుత్వ కాలేజీకి తాత్కాలిక భవనవసతికి ప్రభుత్వం రెండు లక్షలు విడుదల చేస్తుందన్నారు వినిపిస్తున్నది. ఇంతవరకూ విడుదల వుత్తర్వు రానూలేదు, తాత్కాలిక షెడ్లు వేసనూ లేదు. ఈ తరహా నెల్లూరు జిల్లా అంధ్ర ప్రదేశ్‌లో వ్యత్యాసమనేది పోలి వుంటుందా?

ఇక ఈ సంవత్సరంనుండి అదనంగా ప్రారంభమవుతున్న రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ కోర్సు విలకాయంతో కూడా అందరూ అవశ్యంగా చెట్లక్రిందనే చదువుకోవల్సి వుంటుంది.

బిట్రగుంట, కందుకూరు ప్రభుత్వ కాలేజీల సంగతి యీ సంవత్సరంనుండి అధ్వాన్నంగా వుండబోతుంది. కందుకూరు కాలేజి స్థల వ్యవహారమే యింకా తేలలేదు. ఈ విషయాలు పట్టించుకునే నాథుడెవరు?

వెంకటగిరి కాలేజి సత్యసాయిబాబా స్వామీజీవారికి సమర్పితం కాబోతుందా అనే ప్రశ్న యీ సంవత్సరాంతంకి వుదయించదు. గత ఆదివారం జరిగిన వెంకటగిరి ఎడ్యుకేషనల్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో యీ విషయం తేలిపోయింది. స్వంతంగానే కాలేజి నిర్వహణ కొనసాగించాలనే ఆత్మవిశ్వాసాన్ని అధికసంఖ్యాక సభ్యులు వెల్లడించినట్లున్నారు. స్థానికులనుండి మూడునాలుగు షెడ్ల నిర్మాణ వాగ్దానాలున్నవి. రాయ్య, ఇటుక వగైరా సామాగ్రి కొంత రెడీగా వుంది, వొకటిరెండు నెల్లోనే తాత్కాలిక షెడ్లు పూర్తిచేసే గట్టి ప్రయత్నంలో వున్నారు. కృతనిశ్చయంతో కృషిచేసి నిరాటంకంగా కాలేజి పరిపాలన సాగించాలని అనుకున్నారు. ఎన్. రాజేశ్వరరావు బృందంవారి సంగీత ప్రోగ్రాం వొకటి యేర్పాటుచేసి కొంతడబ్బు వసూలుచేసే పథకంకూడా వేసుకున్నారు. సో, కాలేజి సత్యసాయిబాబా వారికివ్వవేసే పథకమునే ప్రశ్నే, యిక యీ సంవత్సరం వుదయించక పోవచ్చును.

ఇక పాదర్ పెర్కర్ నుండి ప్రోత్సాహకరమైన వలుకులా, విదేశీసంస్థలనుండి వ్యవసాయ యంత్రపరికరాల వాగ్దానాలు వీరి ఆత్మవిశ్వాసాన్ని ద్విగుణీకృతం చేస్తున్నట్లున్నాయి.

వాకాడు విద్యానగర్‌లో సర్వతోముఖ మార్పులు జరిగిపోతున్నాయి. కాలేజి ప్రక్కన 'హిల్‌వ్యూ' అనే అధునాతన టీ రెస్టారెంట్ వొకటి వెలసింది మొన్న జూలై 1 తేదిన. కాఫీ టిఫిన్, పానీయాలు, భోజనాదులు అక్కడ లభ్యమవుతాయి. కాలేజి విద్యార్థులకు, స్టాఫ్‌కు వొక మంచి 'ఎట్రాక్షన్'గా వుండగలదు. ఈ హోటల్ చూచిన తర్వాత 'లో కలిస్టు' లో వొక భావం కల్గింది. ఆ మధ్యన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎదురుగా ఇద్దరు ఎమ్మెస్సీ ఎకనమిక్స్ పాసైన విద్యార్థులు కలిసి వొక చిన్న కాఫీహోటల్ పెట్టి నెలకు చెరి మూడొందలు దొరుకుతోందని సంపాదిస్తున్నారనే వార్త వచ్చింది. అట్లాంటి 'డిగ్నిటీ ఆఫ్ లేబర్' స్వతంత్ర మనస్తత్వం మన విద్యార్థుల్లో కల్గాలి. ఆ మార్గాన వాకాడు విద్యానగర్‌లో కూడా కృషి జరగాలి. ఒకప్పుడు పల్లెకారుగా వుండిన ఆ ప్రాంతమంతా ఇంకొన్నాళ్ళుపోతే వొక అధునాతన కాలనీగా తయారయ్యే యోగం పట్టబోతున్నది. విద్యానగర్ లోనే స్టేట్ బ్యాంకు పే-ఆఫీసు సబ్ బ్రాంచి కూడా త్వరలో రాబోతున్నదనే మాట కూడా వినబడుతున్నది. క్రమంగా కోట ప్రాంతానికంతా యిదొక సేత్రపర్యమైన ప్రదేశంగా తయారవుతుందా అన్పిస్తున్నది— హాస్పిటల్ కూడా పూర్తయితే.

కావలి కాలేజీలో యీ సంవత్సరం నుండి పీ.యు.సి. సెక్షన్లు పెట్టినట్లే వాకాడు కాలేజీలో లేడీసుకు ప్రత్యేకంగా 'హవుస్ హోల్డ్ ఆర్ట్స్ ఫైన్ ఆర్ట్స్' సబ్జక్టు వొకటి ఇంటర్మీడియట్ కోర్సులో ప్రవేశపెట్టారు, చూడాలి ఎంతమంది విద్యార్థినులు చేరారో? — —

## ఆంధ్ర ప్రాంతీయులు

(మొదటిపేజీ తరువాయి)

ఉంతకంటె పొరపాటు వుండబోదని మేము స్పష్టంచేస్తున్నాము. తెలంగాణా వుద్యమవాదులు ప్రత్యేక తెలంగాణాను తప్ప ఇంక దేనినీ అంగీకరించేస్థితిలో లేరు. హైదరాబాదుకాదు, హాయ్యర్ కమాండుకాదు- తెలంగాణావారు ఎవర్నీ లెక్కచేసేస్థితిలోలేరు. అందువల్ల రాష్ట్రపతిపాలనవల్ల కలుగగల ప్రయోజనం ఏమిలేదు. పార్లమెంటరీలో ఒక నిర్ణయం తీసుకునే ముందు ఈ పరిస్థితులన్నిటిని పరిశీలించాలి, చర్చించాలి. ఆంధ్రులను కూడా సంప్రదించాలి. ఒక అభిప్రాయానికి రావలసిన తరుణంకూడా మించిపోతున్నది. ఇప్పుడు కావలసింది మరోమంత్రి వర్గమూ, రాష్ట్రపతిపాలనా అనేదికాదు; ఆంధ్ర-తెలంగాణాలు కలిసివుండటమా, విడిపోవడమా అనేదే. ఇది కాంగ్రెస్ అగ్రనాయకులు తేల్చవలసిన సమస్యకాదు; ఆంధ్రప్రాంతీయులు తేల్చుకోవలసిన సమస్య అని మా అభిప్రాయం. ఇందులో గత కీర్తులు, గత ప్రాభవాలు, గత పెద్దల చరిత్రలు కాదు మనలను ప్రభావితం చేయవలసింది; నిన్న నేటి అనుభవాలు, రేపటి నవకాలే మనలను నడిపించాలి.


# సోనా ఎరువు చెరుకుకు ప్రసిద్ధి గాంచినదని మీకు తెలియ పరుస్తున్నా.



రెండువిధాలుగా పనిచేసే అద్వితీయమైన 'సోనా' పుష్కలంగా పండించి అధిక సంపాదనకు నాకెంతో సహకరించింది.










సోనా (కాల్షియం అమ్మోనియం నైట్రేట్ 25%N)

పైర్లు ఏపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు.




• పూర్తి వివరాలకు వ్రాయండి: సేల్సు మేనేజరు, ఫర్టిలైజర్సు అండ్ కెమికల్సు డివిజన్, హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్, 4, ఫెయిర్లీ ప్లేస్, కలకత్తా-1


Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170. Thipparajuvari Street, Nellore (A.P.)